ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.08.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ తన సొంత పారిశ్రామిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూనే, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో సంబంధాలను కొనసాగించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.
2. అహింస, శాంతి భారతదేశ సంస్కృతి అని, ఈ అహింస భావనను ఎవరూ తమ బలహీనతగా భావించే పొరపాటు చేయకూడదని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.
3. విశాఖపట్నంలో జరిగిన బ్రిక్స్ యువజన మంత్రుల సమావేశం - సంయుక్త ప్రకటన ఆమోదంతో ముగిసింది.
4. ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లో పుల్లెల గాయత్రి గోపీచంద్, ట్రీసా జాలీ జోడి కాంస్య పతకం సాధించింది.

------------------------

**JAISHANKAR-WORLD LEADERS FORUM**

భారత్ తన సొంత పారిశ్రామిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూనే, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో సంబంధాలను కొనసాగించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2026'లో మాట్లాడుతూ ఆయన.... ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో దేశాలు స్థిరత్వాన్ని గుడ్డిగా నమ్ముకోకుండా, తమ బలహీనతలను తగ్గించుకోవాలని, ఆర్థిక ప్రత్యామ్నాయాలను విస్తరించుకోవాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ, ఆర్థిక ఉద్రిక్తతలు దేశాలకు, వ్యాపారాలకు కొత్త

సవాళ్లను సృష్టిస్తున్నాయని మంత్రి అన్నారు. ఈ ఒత్తిళ్లను తట్టుకుని ముందుకు సాగడానికి ఆయన నాలుగు సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించారు.

**NSD**

-------------------------------

## RAJNATH- NON VIOLENCE

అహింస, శాంతి భారతదేశ సంస్కృతి అని, ఈ అహింస భావనను ఎవరూ తమ బలహీనతగా భావించే పొరపాటు చేయకూడదని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం అన్నారు. దేశ భద్రత, సార్వభౌమాధికారం, గౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి....

**Byte- Rajnath Singh**

జైన మతం దేశ నాగరికత, సంస్కృతికి గర్వకారణమని, జైన సంప్రదాయాలు, వారసత్వ సంపదను సంరక్షిస్తుందని, ప్రోత్సహిస్తుందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలలో విదేశాల నుండి ఒకప్పుడు చోరీకి గురైన 20కి పైగా పూజ్యనీయమైన తీర్థాంకరుల విగ్రహాలను తిరిగి భారత్ కు తీసుకువచ్చామని ఆయన తెలిపారు.

**NSD**

-------------------------------

## TEXTILE WASTE - CREATE JOBS

వస్త్ర వ్యర్థాల సమస్యను పరిష్కరించడంతోపాటు నూతన ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు నవి ముంబై వస్త్ర వ్యర్థాల పునర్ వినియోగ విధానాన్ని మహారాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ పిలుపునిచ్చారు.

నవి ముంబైలో ప్రతి నెలా దాదాపు 78 టన్నుల వస్త్ర వ్యర్థాలు సేకరిస్తున్నారని, వ్యర్థాలను స్థిరమైన వనరులుగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. నవి ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం మాదిరిగానే, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో కూడా ఒప్పందాలు చేసుకునేలా కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ కృషి చేస్తోందని అన్నారు.

**NSD**

--------------------------------

**RAJNATH- NOIDA**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆరోగ్య రంగాన్ని అనుసంధానించడం చాలా అవసరమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఒక ల్యాబ్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.... దేశంలో నగరాల సంఖ్య పెరుగుతున్నందున, దానికి తగినట్లుగా ఆరోగ్య మౌలిక సదుపాయాలు కూడా విస్తరించాలని అన్నారు. గత పన్నెండు సంవత్సరాలలో దేశంలో వైద్య సౌకర్యాలు గణనీయంగా విస్తరించాయని తెలిపారు. ఆరోగ్యకరమైన, సమర్థవంతమైన దేశాన్ని నిర్మించడం ద్వారా అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కేవలం వ్యాధులకు చికిత్స అందించడంతోనే ఆగిపోకుండా, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించాన్నారు.

**NSD**

--------------------------------

**REV. NADDA- FERTLIZER**

ప్రస్తుత ఖరీఫ్, రాబోయే రబీ సీజన్ల కోసం ఎరువుల శాఖ సన్నాహాలను కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా న్యూఢిల్లీలో సమీక్షించారు. రైతులకు ఎరువులు నిరంతరంగా, అవాంతరాలు లేని సరఫరాను, సమయానికి అందేలా చూడటమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని నడ్డా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎరువుల శాఖ కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**NSD**

--------------------------------

**EVE. AP BRICS**

విశాఖపట్నంలో జరిగిన బ్రిక్స్ యువజన మంత్రుల సమావేశం - సంయుక్త ప్రకటన ఆమోదంతో ముగిసింది. బ్రిక్స్ దేశాల మధ్య యువజన సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించడంతో పాటు, విద్య, నైపుణ్యాలు, పారిశ్రామికవేత్తలుగా ఎదుగుదల, ఆవిష్కరణలు, సామాజిక అభివృద్ధిలో యువతకు మరిన్ని అవకాశాలను విస్తరించే మార్గాలపై ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర యువజన వ్యవహారల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య మాట్లాడుతూ... భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత భాగస్వాములుగా ఉండాలని ఉద్ఘాటించారు. 'వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాకారం చేయడంలో సహాయపడటానికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువ నాయకులను అభివృద్ధి చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని ఆయన తెలిపారు.

**NSD**

-------------------------------

**JAISHANKAR-RUSSIA VISIT**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు రష్యాకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా, వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారానికి సంబంధించి భారత్-రష్యా అంతర్-ప్రభుత్వ కమిషన్ 27వ సదస్సుకు ఆయన సహ-అధ్యక్షత వహిస్తారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ జైశంకర్ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌ను కూడా కలుసుకుని, ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై పరస్పర అభిప్రాయాలను పంచుకుంటారు.

**NSD**

-------------------------------

**SHAH- DARJEELING**

దేశ తూర్పు సరిహద్దుల్లోని భద్రతా ఏర్పాట్లను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిన్న అధికారులతో సమీక్షించారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా సిలిగురి శివార్లలోని సుక్నా వద్ద పశ్చిమ బెంగాల్, కేంద్ర భద్రతా బలగాల సీనియర్ అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. 'చికెన్స్ నెక్' అని పిలిచే సిలిగురి కారిడార్‌లో భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. సరిహద్దు నిఘాను వేగవంతం చేయడం, కేంద్ర భద్రతా దళాలు, నిఘా వర్గాలు, పరిపాలనా యంత్రాంగం మధ్య సమన్వయాన్ని మెరుగుపచేందుకు 'త్రిభుజ భద్రతా గ్రిడ్' కోసం కార్యాచరణ సిద్ధం చేయడంపై ఈ చర్చలు సాగాయి.

**NSD**

-------------------------------

**BWF BADMINTON**

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పుల్లెల గాయత్రి గోపీచంద్, ట్రీసా జాలీ జోడి కాంస్య పతకం సాధించింది. నిన్న జరిగిన మహిళల డబుల్స్ సెమీఫైనల్స్ లో చైనాకు చెందిన లియు షెంగ్షు, టాన్ నింగ్ జోడీ చేతిలో 21-18, 13-21, 8-21 తేడాతో పరాజయం పాలైంది. తొలి గేమ్‌లో ఆరంభంలో ఆధిక్యం సాధించి, ఆ తర్వాత 16-18తో వెనుకబడినప్పటికీ పుంజుకుని గేమ్‌ను గెలుచుకుంది. అయితే రెండో గేమ్‌లో 11-10తో నిలిచినా చైనా ద్వయం వేగం పెంచడంతో చేజార్చుకుంది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో చైనా జోడీ సంపూర్ణ ఆధిక్యం ప్రదర్శించడంతో భారత జంట పోటీ ఇవ్వలేక కాంస్యంతో సరిపెట్టుకుంది.

**NSD**

--------------------------------

**VP MALHAR**

భారతదేశపు అత్యంత శక్తివంతమైన సాఫ్ట్ పవర్ రూపాల్లో సంగీతం ఒకటని, ఇది భాషలు, సరిహద్దులను దాటి మైత్రిని, అవగాహనను, సద్భావనను పెంపొందిస్తుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలో యువతను ఉద్దేశించి నిర్వహించిన వర్షాకాల సంగీత కార్యక్రమం 'మల్హార్' ను ప్రారంభించిన సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ... దేశంలోని ప్రతి ప్రాంతానికి  సంగీత సంప్రదాయాలు, శైలి ఉన్నప్పటికీ, దేశాన్ని ఐక్యం చేసే బలమైన సూత్రాలలో సంగీతం ముఖ్యమైనదని అన్నారు.

**NSD**

**----------------------------------**

**UKRAIN RUSSIA DADULU**

ఉక్రెయిన్‌లో  రష్యా జరిపిన డ్రోన్, క్షిపణి దాడుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మధ్య ఉక్రెయిన్‌లోని షాపింగ్ సెంటర్‌పై రష్యా జరిపిన దాడిలో 16 మంది మరణించి, 130 మంది గాయపడిన మరుసటి రోజే ఈ దాడులు జరిగాయని అధికారులు తెలిపారు.

**NSD**

**----------------------------------**

**SHUKLA :: JAIRAJ MP-I**
**23.08.2026**

**REV. NADDA- FERTLIZER**

Union Minister of Chemicals and Fertilizers Jagat Prakash Nadda reviewed the preparedness of the Department of Fertilizers for the ongoing Kharif and upcoming Rabi seasons **yesterday.** During the meeting held in New Delhi, Secretary and senior officers of the Department of Fertilizers were present. In a social media post, Mr Nadda said that the fertilizer situation remains comfortable. He said, ensuring a continued, uninterrupted supply and timely availability of fertilizers to farmers remains the top priority of the government.

**Anand/0548**

**SHUKLA MP-I**
**23.08.2026**
**JAISHANKAR-RUSSIA VISIT**

External Affairs Minister Dr S Jaishankar will undertake a two-day official visit to Russia, beginning today. The Minister will co-chair the 27th Session of the India-Russia Inter-Governmental Commission on Trade, Economic, Scientific, Technological and Cultural Cooperation. During the visit, Dr Jaishankar will also meet Russian Foreign Minister Sergey Lavrov and exchange perspectives on regional and global issues.

**CB/RISHU/SAKLEN/0453**

**SHUKLA MP-I 23.08.2026**
**RAJNATH- NON VIOLENCE**

Defence Minister Rajnath Singh has asserted that non-violence and peace is India's culture and no one should make the mistake of considering this value of non-violence as its weakness. Mr Singh said that safeguarding the country's security, sovereignty, and honour is the foremost duty of the government. Mr Singh was speaking at a function in New Delhi.

**(Byte- Rajnath Singh)**

https://x.com/rajnathsingh/status/2091143800890777671/video/1

Mr Singh also said that Jain religion is the pride of India's civilisation and culture and Narendra Modi government has given priority to the preservation and promotion of the Jain traditions and heritage. He said, in the past few years, more than 20 revered Tirthankara idols that were stolen at some point in time have been brought back to India from foreign countries.

**CB/Anand/0404**

**SANT EP-I 22-08-2026**

**JAISHANKAR-WORLD LEADERS FORUM**

External Affairs Minister Dr S Jaishankar has said that India must remain engaged with the world's major economies while strengthening its own industrial and economic capabilities. Speaking at the Economic Times World Leaders Forum 2026 in New Delhi, Dr Jaishankar emphasized that the emerging global environment requires countries to reduce vulnerabilities, broaden their economic options and prepare for disruptions rather than rely on assumptions of stability. The Minister further stressed that growing geopolitical and economic tensions are creating new challenges for countries and businesses. He proposed a four-part approach to navigate these pressures, which include reducing risks, diversifying partnerships and sources, addressing market distortions and maintaining a margin of safety.

**[S/B- DR S JAISHANKAR]**

Talking about India-China relations, Dr Jaishankar said India should continue doing business with China while developing the domestic strength needed to compete with it.

**[S/B- DR S JAISHANKAR]**

**PRIYA/2019HRS**

SANT EP-1 22/08/2026

**RAJNATH- NOIDA**

Defence Minister Rajanth Singh has emphasised on the integration of healthcare with modern technology. He said, as the number of cities is growing, the country's healthcare infrastructure should also expand accordingly. Mr Singh was speaking after inaugurating a lab facility at Noida in Uttar Pradesh. Mr Singh said that over the past twelve years, the country has witnessed a significant expansion of medical facilities. He said, building a healthy and capable India will further strengthen the resolve for a developed India. He also observed that the aim should not be limited merely to treating diseases but the healthcare system of the future must focus more on prevention, early detection, risk assessment, and personalized healthcare. Mr Singh said that diagnostic medicine is also undergoing a remarkable transformation today. He noted that Artificial Intelligence, advanced medical imaging, molecular diagnostics, genomics, digital pathology and data-driven healthcare are completely transforming the way diseases are diagnosed and managed. The Defence Minister said that the government is also introducing new technology in Armed Forces Medical Services.

**( Byte- Rajnath Singh)**

**Anand 1924 hrs**

**SANT::SWATI EP-I**
**22.08.2026**

**EVE. AP BRICS**

The BRICS Youth Ministers’ Meeting concluded in Visakhapatnam today with the adoption of the BRICS Youth Ministers’ Joint Statement. The meeting reviewed progress in youth cooperation among BRICS countries and discussed ways to expand opportunities for young people in education, skills, entrepreneurship, innovation and social development.

The Joint Statement identified key areas including education, training and skills, youth entrepreneurship, science and technology, health and sports, environment and sustainability, social and cultural participation, volunteering, poverty reduction, interfaith dialogue and youth inclusion.

Presiding over the meeting, Union Minister for Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya said youth must be partners in shaping the future. Referring to India's vision for Viksit Bharat @ 2047, he said Prime Minister Narendra Modi has called for developing one lakh young leaders without a political background to help realise the vision.

**<><><>ALLU MURALI/VIJAYAWADA/MAIL/1926**

**SHUKLA MP-I 23.08.2026**

**TEXTILE WASTE - CREATE JOBS**

Union Textiles Minister Giriraj Singh has called for expanding Navi Mumbai's textile waste recycling model to other municipal corporations in Maharashtra to address the growing problem of textile waste while creating new employment opportunities. Mr Singh said around 78 tonnes of textile waste is collected every month and stressed the need to turn waste into sustainable resources. He said the Union Ministry of Textiles should explore agreements with other municipal corporations similar to the arrangement with the Navi Mumbai Municipal Corporation. Mr Singh made the remarks during his visit to the Textile Recovery Facility (TRF) at CBD Belapur, where he inspected the project. Navi Mumbai Municipal Corporation Commissioner Dr Kailas and Deputy Mayor Dashrath Bhagat were present. He said the model developed by Navi Mumbai Municipal Corporation should be expanded across Maharashtra and the Mumbai Metropolitan Region, with greater public participation.

**CB/C PRARTHANA/SHAILAJA/MUMBAI/MAIL/0410**

**VP- MALHAAR (FOR PARIKRAMA)**

Vice President C. P. Radhakrishnan highlighted music as one of India's greatest forms of soft power, capable of transcending language and borders and fostering friendship, understanding and goodwill. He said this while inaugurating the youth-centric monsoon-themed musical programme, 'MALHAR', in New Delhi yesterday. More from our correspondent.

**ADD SHAH- DARJEELING MEETING**

Union Home Minister Amit Shah today held a meeting to review security arrangements along the country’s eastern borders, with a special focus on strengthening security at the Siliguri Corridor, also called the 'Chicken's Neck.' Mr. Shah held the meeting with senior officials of West Bengal and central security forces at Sukna, on the outskirts of Siliguri, on the third and final day of his visit to the state. Senior officials of the Border Security Force and Sashastra Seema Bal, deployed along the borders, also attended the meeting. The discussions focused on strengthening border surveillance, improving coordination among central security forces, intelligence agencies, and the state police and administration, and preparing a framework for a proposed ‘Triangular Security Grid’. The meeting assumes significance as Siliguri is located close to the international borders with Nepal, Bhutan and Bangladesh. The narrow Siliguri Corridor is also the principal land link connecting the Northeast with the rest of the country.

**REV. BWF BADMINTON WC - SEMI FINAL**

In the BWF Badminton World Championships, India’s Treesa Jolly and Gayatri Gopichand clinched a historic bronze medal after bowing out in the women’s doubles semi-final against top seeds and defending champions Liu Sheng Shu and Tan Ning at the Indira Gandhi Indoor Stadium in New Delhi. The Indian duo took the opening game 21-18, but the Chinese pair bounced back to win the next two games 21-13 and 21-8.